

# కాత్యాయని కలలు

ఎస్. రంజాన్‌బి

ప్రపంచంలో ఆశ, కోరిక లేని మానవుడు లేడు. బహుశ ఆశ కోరికలేని మనిషి వున్నాడంటే అతనిలో ఓ దివ్యశక్తి వున్నట్లే! అతను దైవస్వరూపుడే! ఈ ఆశా కోర్కెలకు స్త్రీ పురుష వ్యత్యాసాలు, చిన్నా—పెద్దా తేడాలు, గొప్ప—బీదా తారతమ్యాలు అనేవి లేవు. పసికందు దగ్గరినుండి పండు ముదుసలివరకు 'కోరిక' అనేది వుండటం సహజం. ప్రతి వ్యక్తి భవిష్యత్తును గురించి బంగారు కలలు కనటం, ఆ కలలు ఫలించినా ఫలించక పోయినా రోజు రోజుకు వాటికొక విశిష్ట రూపకల్పన సృష్టించి సంతృప్తి చెందుతాడు. ఆనందిస్తాడు. ఆ ఆశతోనే జీవిస్తాడు. మనిషి ఆశాజీవి.

అనుకున్న కోరికలు, ఆశలు, ఆశయాలు నెరవేరితే మానవుని స్వైరవిహారానికి, ఘాతుక చర్యలకు ఓ హద్దూ—పద్దూ అంటూ వుండదు.—పైగా జీవితంలో అనుకున్నవన్నీ జరిగితే యింత లాయలాసం జంజాటనం బాధలు వ్యథలు కూడా వుండవు.

కన్న కలలన్నీ ఫలించితే మానవునికి పట్టపగ్గాలే వుండవు. అందుకనే మనిషి చుట్టూ ఓ అతీతమైన శక్తి పరిభ్రమిస్తూనే వుంది. దానినే 'విధి' అని రెండక్షరాలలో సతతం మననం చేసి కొంటున్నాడు. విధికి నిర్వచనం 'యిదీ' అని ఖచ్చితంగా చెప్పటం కష్టం!

ఆశ ప్రక్కన నిరాశ—కోరిక ప్రక్కన వ్యథ, కల ప్రక్కనే చీకటి వెన్నాడుతూనే వుంటాయి అసలు జీవితమంటేనే ఆశా నిరాశల సమ్మేళనమని మన పెద్దలు ఏనాడో నిర్వచించారు. అది నాటికి నేటికి ఏనాటికైనా చెరిగిపోని సత్యం!

కాత్యాయనికూడ పై కోవకు చెందినదే! చిన్నప్పటినుండి కాత్యాయని కమ్మనికలలు

కన్నది. భవిష్యత్తుని గురించి బంగారు వూహాలను సృష్టించుకొని నీలాకాశంలో స్వేచ్ఛా విహంగంలా విహరించింది. ఆ విహారంలో మైమరచిపోయింది. మురిసి పోయింది. కాని—యీ నాడు? ఆశలోనే నిరాశ నిస్పృహ. కోర్కెలోనే బాధా వ్యధా. కలలోనే కాఠిన్యం కటిక చీకటిని సృష్టించుకొని సంఘాన్ని దృష్టిలో పెట్టుకొని దాని విమర్శనలకు, హేళనలకు, అవమానాలకు లోను కాకుండా వుండాలని తన కోర్కెలకు ఆశలకు ఆశయాలకు స్వస్తిచెప్పి స్మశానంలాటి తన హృదయంలో వాటిని సమాధి చేసింది.

తన పదహారవ యేటనుండి డాక్టరు చదివి 'మానవసేవే మాధవసేవ' అనే సూత్రం తు చ. తప్పకుండా ఆచరించి సంఘంలో సుస్థిరమైన స్థానాన్ని, కీర్తిని గడించాలనీ డబ్బుకన్న మనిషికి మంచి తనమే నిజమైన ధనమని నిరూపించి ప్రజలలో ఓ అద్భుతమైన చైతన్యాన్ని రేకెత్తింపజేయాలని, ఆనాడే తనకు నిజమైన పరిపూర్ణత సిద్ధించడమే కాక తన జీవితం ధన్యమౌతుందనే వూహించింది. సముద్రం అలలపై తేలిపోతున్నట్టు కలల అలలలో సోలిపోయింది, వూగి పోయింది.

కాని ఈనాడు? డాక్టరు బదులు హైస్కూలులో ఉపాధ్యాయవృత్తి చేపట్టి మోయలేని భారంతో సుశీల, రమ, సురేష్ లను పోషించుతుంది. అడుగడుగున ఆర్థిక బాధలే! అణువణువున దహించుకుపోయే అవమానాలే! తనకు వచ్చే నూటడెబ్బది రూపాయలలోనే సురేష్ ఫీజులు కట్టాలి! సుశీలకు మందులు వాడాలి! రమకు చక్క చక్కటి ఫ్రాకులు కుట్టించాలి. చాలీచాలని జీతం. ఖావలేని, బ్రతకలేని జీవితం.

రానురాను కాత్యాయనికి జీవితమంటేనే విరక్తి చెందుతుంది. స్కూలులో తోటి వుపాధ్యాయునిలో మాట్లాడితే తప్పు! బజారులో తెలిసినవారు కన్పించితే పలకరించటం తప్పు! నిత్యావసరాలకు ఒకటికి రెండుసార్లు బజారు వెళితే తప్పు! అంతా తప్పే! అంతా అపవిత్రతే! బహుశా కన్యాజీవితమే కత్తి మీద సాములాంటిది కాబోలు!

ఆరోజు ఆదివారం కావటంవలన రవీంద్ర గారి గీతాంజలి తీసి చదవడం ప్రారంభించింది

వౌనం అభివ్యక్తమైతే భాష.
భాష అవ్యక్తమైతే వౌనం.
వౌనం భావానికి చెందింది.
భాష రూపానికి చెందింది.

భాషారూపం వౌనభావాన్ని ప్రస్ఫుటపరుస్తుంది. వౌనభావం భాషారూపాన్ని రూపొందిస్తుంది. భావాన్ని వ్యక్తపరిచేదే భాష. నిశ్శబ్దాన్ని సశబ్దం చేసేదే భాష'

కాత్యాయని ఎంతో మధురంగా నాలుగైదు సార్లు చదువుకొని ఏదో తన్మయత్వంతో అవ్యాజమైన అనుభూతిని పొందినట్లే భావించి తన ప్రమేయం లేకుండానే పుస్తకంపై నీటి బిందువులను రాల్చేసింది.

అబ్బ! ఎంత తియ్యటి రచన! ఇటువంటి ఉత్కృష్టమైన రచన సాగించాలంటే అందరికి సాధ్యమేనా? రవీంద్రులువారు ఎంతటి మహాసేయులో! నిజంగా పూర్ణ పురుషులే!

మహత్తుకు ఆలవాలమైన భారత భూమిలో పుట్టిన తనేమి మహత్వాన్ని పొందలేకపోయింది. 'నాలో ఏ అద్భుతశక్తి మహత్తర రచనాసంపత్తి కూడా లేదు కదా!' అని కిటికీ చువ్వల గుండా ఆకాశాన్ని ఆవరించిన మేఘాల సంరంభాన్ని చూస్తూ 'మేఘములో మెరుపుంది నా జీవితంలో వెలుగేది? భగవంతుడు నన్ను మనిషిగ సృష్టించాడే కాని నొసటన సుఖమూ—శాంతీ వ్రాయుట మరిచాడా? పూర్ణిమాశరత్తు నా జీవితానికే లేదా?' అని ఆలోచిస్తున్న కాత్యాయని దభీలుమని వంటింట్లో గిన్నె మ్రోగటంతో జడుసుకున్నట్లుగ వులిక్కిపడి వంటింట్లోకి వెళ్ళి 'సుశీ! ఏమిటి పడేశావు?' అన్నది లోపలకు తొంగిచూస్తూ...

'కళ్ళు పొగతో కమ్ముకుపోయినా, చేతులు వ్రేళ్ళు కాలినా, గిన్నెలు పగిలినా నాకేం బాధ? కురులు చెదరకుండ కుచ్చెళ్ళు నలగకుండ కూర్చుంటావు? వెట్టి చాకిరంతా చేయమని నానొసట వ్రాశాడు దేవుడు! ఎవర్ని అని ఏం ప్రయోజనం? అందరికీ సుఖపడే రాత వుండొద్దు! అదేమంటే సంపాయించి మీ మొఖాల్న వేస్తున్నానంటున్నావు?' అన్నది చకచక కోపం తోనే సుశీల.

అన్యం పుణ్యం ఎరుగని సుశీలలో యింతటి వాక్పటిమ, గాంభీర్యం వున్నదని ఎన్నడూ ఆలోచింపని కాత్యాయని నిజంగా ఆ మాటల ప్రవాహానికి స్తబ్ధురాలై పోయింది క్షణ కాలం.

'పాపం! సుశీల చిన్నది! బాధలు బరువులు భరించటం అట్టే అనుభవించలేని అమాయకత్వం! పాపం నిద్ర లేచినది మొదలు యింట్లో పనులన్నీ తానే చూచుకోవటం వలన పైగా ఆదివారమైనా అక్క సహాయపడలేదన్న కోపంతో అన్నదే కాని బుద్ధిపూర్వకంగ సుశీల అన్న మాటలు కావవి.' అని సరిపెట్టుకొని మామూలుగ తన గదిలోకి వచ్చి డిక్షనరీలో భద్రంగ దాచిపెట్టుకొన్న ఓ లేఖ తీసి చదవ నారంభించింది...

డియర్ కాంతీ!

నాయీ సంబోధనకు ఆశ్చర్యపోతున్నావా? స్కూలు అడ్రసుతో నీకు జాబు వ్రాయటం ఓ పెద్ద సాహసమేననుకుంటాను. దయచేసి నన్ను చీదరించుకోనక సమాధానం ఇస్తావు కదూ!

కాంతీ!

ప్రపంచంలోని కరుణంతా నీ కళ్ళల్లోనే నిబిడీకృతమైనదనుకొంటున్నాను కవ్వించే నీ కళ్ళన్నా పిరుదలను తాకుతూ వయ్యారంగా వూగిపోయే నీ వాలుజడన్నా, మధురిమ లొలికే దొండపండు వంటి నీ పెదిమల సోయగమన్నా, కెంపుతో క్రొత్త అందాలను పుంజుకొనే నీ చుబుకమన్నా, నీ గుండెలలో దోబూచులాడే నీ మంచితనానికే నేను నివాళులర్పించాలనీ, కాదు కాదు జోహార్లర్పించి నిన్ను నాదానిగా అంటే వివాహం చేసికోవాలని నిశ్చయించుకున్నాను. మరి! నీకు సమ్మతమేనా?

'ఇంతకూ యితగాడెవరబ్బా!' యని ఆలోచనలో పడ్డావుకదూ! నీవు స్కూలుకు వెళ్ళే దారిలో ప్రతాప్‌కుమార్ హాస్పిటల్ ఎదురు బట్టలకొట్లో సూట్లు వేసికొని కూర్చొని ప్రతిరోజూ నిన్ను చూస్తూ చిరునవ్వులు చిందిస్తానే! అదే! నేనే! అంటే! నన్ను నేను వర్ణించుకుంటుంటే నవ్వుకొంటున్నావా?


దృఢమైన కాయము కాదు గాని పాలుగారే ముఖారవిందమ్! స్థిరత్వం గాంభీ

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాతో
ఉపశమనం పొందండి
శస్త్రచికిత్స
అవసరములేదు!

DOL-327 TEL

ఏజెంట్లు కావలెను

30% కమిషన్‌మీద ప్రఖ్యాత "ఎస్కార్ట్" 3 బ్యాండ్, ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్లు విక్రయించుటకు ఏజెంట్లు కావలెను. ఉచిత షరతులకు, శాంపిలు ట్రాన్సిస్టర్‌కై నేడే వ్రాయండి.



JAPCO, (APWM-27)
P.O. Box 1382, Delhi—6.

1969 లో మీ అదృష్టము

మీరు ఒక పోస్టు కార్డుమీద యే పుష్పము పేరునైనా వ్రాసి, మీ అడ్రసు తెలుపండి. మేము మీకు రాబోవు సంవత్సరంలో జరుగు ముఖ్య సంఘటనలు అనగా వ్యాపారంలో లాభ నష్టాలు, నర్కరులో ప్రమోషన్ ట్రాన్సఫరు, విదేశ జయనం, వివాహం సుఖ సంతోషాలు



మరియు చెడు నక్షత్రాలకు శాంతి చేసుకొను విధానములు రు. 1-25 లకే పంపెదము. శాస్త్రీజీ అదనంబకడ ఫామా దినత్రుప్తి చెందగలరు.

PT. DEV DUTI SHASTRI
RAJ JYOTSHI (MAP)
P. B 86. JULLUNDUR CITY.


# కాత్యాయని కలలు

ర్యం మూర్తీభవించిన ముఖారవిందమని స్నేహితులంటారు గాని నాకెందుకో అలా అన్పించదు. కోటేరులాంటి ముక్కు కాదు కాని చట్టిముక్కు మాత్రం కాదు. ఆలోచిస్తున్నట్లున్న నా కళ్ళంటే మా స్నేహితులందలూ యిష్టపడతారు మరి! నీవేమంటావో! 'ఛీ సిగ్గులేదా నీకు నీవే యిలా వర్ణించుకుంటున్నావు?' అని ఛీత్కరించుకుంటున్నావా ? నేనెంతైనా మగవాడిని. మరి సమాధానం ఎప్పుడు?

ఇట్లు
రామారావు.

ఉత్తరమంతా చదివి మరోమారు దీర్ఘంగా నిట్టూర్పు విడిచి సన్నగా నవ్వుకుంది ! ప్రేమ ! ప్రేమ ! ఆడపిల్ల కొంచెం అందంగా కన్పించి కన్యగావుంటే చాలు ఈ యువకులుచేసే తతంగమే యింత ! ప్రేమకు నిర్వచనం తెలియని పిచ్చి నాగన్నలుకూడ ప్రేమిస్తున్నామంటారు !

ప్రతిరోజూ స్కూలుకు వెళ్ళేటప్పుడు వచ్చేటప్పుడు అతనిని చూస్తుందేకాని తాను లక్ష్యపెట్టించుకోలేదు. నవ్వినా, కళ్ళుతిప్పినా, వెక్కిరించినా తాను పట్టించుకొనేదే కాదు. పైగా ఎవరినో అతగాడు అంటున్నాడనుకునేది! అవన్నీ తనను చూసే చేసాడన్నమాట !' ఉత్తరం తీసికొని మంచంపై పడుకుంటూ ఆలోచించింది తన గత జీవిత పుటలు తిరగవేస్తూ కాత్యాయని !

* * *

కాత్యాయని యౌవన ప్రాంగణంలో అడుగుపెట్టిన రోజులవి. తొలకరి పులకలన్నా, వలపుల వయ్యారాలన్నా, ప్రేమ పాఠాలన్నా, శృంగార నైషధాలన్నా తనకు సుతారాం తెలియని రోజులవి ! తనదంతా ఒకటే ధ్యాస ! ఒకటే దీక్ష ! ఒకటే పట్టుదల! అదే తాను డాక్టరీ చదవాలని. మెడలో స్టెతస్కోపుతో వైట్ డ్రెస్‌తో హాస్పిటల్ ఆవరణలో రోగుల మంచి చెడులు తెలిసికుంటూ, వాళ్ళబాధలే తన బాధలని భావించుకుంటూ, వారికి చేతనైనంత సాయంచేసి అందులోని తృప్తిని ఆనందాన్ని అనుభవించి తన జీవితాన్ని చరితార్థం చేసికుందామని ఎన్నెన్నో కలలు కన్నది! కాని విధి ఆ కలలను చెరిపి వేసింది. వాటికి జీవితంలో నామరూపాలు లేకుండ చేసి క్లిష్ట పరిస్థితులను, ఎన్నెన్నో బాధలను సృష్టించింది ఎవరు? విధి !

భగవంతుని లీలలు అనూహ్యమైనవి. కాత్యాయని కలవారింటిలో పుట్టినా కడగండ్లపాలు కాక తప్పలేదు. బాధలు, కష్టాలు, వ్యథలు తెలియకపోయినా, ఆర్థిక యిబ్బందులు అసలెరుగకపోయినా పసిపాప యవ్వనంలో అడుగుపెట్టి స్త్రీ సిసలైన గుట్టును ఎరిగినట్లుగ ఎదిగిన కాత్యాయని తండ్రి తాగుబోతని కాలేజీలో చదివేటప్పుడు తెలిసుకున్నది !

జగన్నాథంగారు స్వతహాగ ముక్కోపి. పైగా చండశాసనుడు. తాను పట్టిందే పట్టు భల్లూకపట్టు. తాను మాట్లాడిందే మాట, దానికిక తిరుగులేదు, సుప్రీంకోర్టు అప్పీలులాగ. తండ్రిదగ్గరకు వెళ్ళాలంటే భయం. దాదాపు కుటుంబంలోని వారందరి దృష్టిలో జగన్నాథంగారు తండ్రి రూపంలో వున్న యముడే !

ఇంక తల్లి జానకమ్మ మంచితనానికి మారుపేరు. ఒక్కమాటతో చెప్పాలంటే ఇరవయ్యో శతాబ్దంలోని సీతాదేవి. ఓర్పుల గని. సుగుణాల రాసి. భర్త తాగినా తందనాలు త్రొక్కినా తన ఓర్పును సడలనివ్వదు.

జగన్నాథంగారు ఒక్కొక్కసారి వ్యగ్ర రూపం దాల్చి తప్పు ఒప్పు ఆలోచింపక మంచి చెడుల విచక్షణ లేక రూళ్ళకర్రతో గొడ్డును బాదినట్లు బాదినా ఆ యిల్లాలు పల్లెత్తుమాట అనేది కాదు. పైగా వయసొచ్చిన పిల్లలు ఎక్కడ వింటారోనని భయపడి లజ్జపడి గొంతులోనే బాధనంతా యిముడ్చుకొనేది కక్కలేక మింగలేక

రోజులు వారాలు నెలలు సంవత్సరాలు యిట్టే దొర్లిపోయాయి. కాలంతోపాటు జగన్నాథంగారి చేతిలో ఆస్తంతా అప్పడంలా చితికిపోయింది. రాను రాను కుటుంబంలో ఆర్థిక యిబ్బందులు తొంగిచూడటం ప్రారంభించాయి. ఆర్థిక యిబ్బందులు తిష్టవేసినా త్రాగటానికి అలవాటుపడిపోయిన జగన్నాథంగారు త్రాగి త్రాగి గుండె ఎండిపోయి పరలోకయాత్ర చేయటం కూడ జరిగిపోయింది. వాన రాకడా ప్రాణం పోకడా ఎవరు చెప్పగలరు ?

జగన్నాథంగారు పోయినంతనే అసలైన బాధలు, కటిక సత్యాలు బైట పడ్డాయి. అవే జగన్నాథంగారు చేసిన అప్పులు! వున్న ఆస్తి అప్పులకు సరిపోగా మిగిలినది 'కాత్యాయనివలనే యీ కుటుంబం గట్టెక్కాలి' అన్న సూచనమాత్రమే! ప్రప్రథమంగా విధి కాత్యాయని ముందు నిలిచి వివిధ భంగిమలలో నృత్యమాడినట్లనిపించింది. తాను వూహించుకున్న సౌధాలు ఒక్కసారిగ కూలిపోయాయి. తన కోర్కెలకు కలలకు కళ్లెలు పడిపోయాయి. అంతే! ఇక అప్పటినుండి ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి, ఇంటి అద్దెంతో కాలేజీ [illegible] కుటుంబ పోషణ కష్టంగా గడుపుకుంటూ కాలం సాగదీసింది.

అంతంత మాత్రానికే కాత్యాయనిని విధి వదిలి వేయలేదు. కాలేజీలో కామేశ్వరరావు తనకు ఓ పెద్ద సమస్య అయి కూర్చున్నాడు. కాలేజీకి వెళ్లేటప్పుడు తనను తప్పనిసరిగా కలిసికోవటం, ఏదో వంకతో పలుకరించటం, రాయవరపు వారి వీధిలో ప్రక్క ప్రక్కనే నడువటం, వెకిలినవ్వులు నవ్వి క్రాపు సరిచేసికొంటూ కాలరెత్తుకోవటం, సినిమాలో హీరోలాగ పేరాల బస్సుస్టాపుదగ్గర పోజులేసి నిలబడటంలాటి పనులు రోజూ చేస్తూనే వుంటాడు.

కాలేజీ ఆవరణలో కన్పించి తోటి స్నేహితులతో కూడి 'వాట్ ఎ బ్యూటీ' అని కేరింతాలు కొట్టటంలాంటి చేష్టలు చేస్తూనే వుంటాడు.

ఓ సారి లైబ్రరీలో కన్పించి 'హలో! కాత్యాయనిగారూ! వీరి పుస్తకం చదివారా? 'బ్రతుకంటే భయం' మంచి డిటెక్టివ్! చాల బాగుంది మీరు చదవండి' అన్నాడు సమీపిస్తూ....

'భయపడేవాళ్లకు బ్రతుకు భయంకరమైనదండి. అటువంటి పుస్తకాలంటే నా వంటిపై తెరులు ప్రాకుతాయి



[illegible]

అలాగే నిర్ఘాంతపోయి కాత్యాయని వైపు చూస్తూ వుండిపోయాడు కామేశ్వరరావు.

ఆ తర్వాత ఓ సారి. లేబరేటరీలో కన్పించి 'పరీక్షలు దగ్గరకు వస్తున్నాయని, ఫెయిలు అవుతారని భయపడి ఆరోగ్యం పాడు చేసుకోబోకండి! సాంబశివరావుగారు మా మామయ్యే! వారు పేపరు బాగా వ్రాయకపోయినా రికమెండ్ చేస్తాను డోన్ట్ వర్రీ!' అన్నాడు.

'థ్యాంక్సు! చదవలేనివారికి రికమెండేషన్లు కాని... అయినా మార్కులు వేయించుకొని ఎన్నాళ్ళు ముందుకు పోగలుగుతారు మిస్టర్ కామేశ్వరరావుగారూ!' అన్నది చెంపపై చాచి కొట్టినట్లుగా....

ఇక అంతే! కామేశ్వరరావు కాత్యాయని జోలికి పోతే ఒట్టు. ఆ తర్వాత కాత్యాయనికే బాధ పడింది ఎందుకంత కటువుగా ప్రవర్తించానా అని.

ఆనందంగా, హాయిగా కాలక్షేపం చేసి కాలేజీనుండి యింటికి వచ్చిన కాత్యాయనికి పిడుగులాంటి సమస్య లేచి! అమ్మకు దగ్గు ఎక్కువగా వుందని! అప్పలనాయుడు వచ్చి చాలా మాటలు మాట్లాడి వెళ్ళిపోయాడని, సురేష్ ఆకలేసి యేడుస్తున్నాడని, రమ స్కూలుఫీజు రేపే కట్టాలని, సుశీల మెట్లు ఎక్కుతూ క్రింద పడిందనీను.

కాత్యాయనికి అడుగడుగున బాధలే! అమ్మకు మందు కావాలంటే కనీసం ఇరవై రూపాయలైనా కావాలి! ఇరవై రూపాయలు ఎవరిస్తారు? పోనీ సుగుణకు చీటీ వ్రాసి

# కాత్యాయని కలలు

పంపితే? సుగుణ తను బాగా స్నేహితురాలే! కాని డబ్బు అడిగితే ఆ స్నేహం అట్టే నిలవదని కాత్యాయని భయం బాధ.

దీర్ఘంగా ఆలోచించుకొని ఓ చిన్న చీటీ వ్రాసి సుగుణనుండి అప్పుతీసికొన్నది. మరేం చేస్తుంది పరిస్థితులు అలాటివి.


ఇంతవరకూ తాను కష్టాలను, కటిక చీకటినే చవిచూచింది. మరి తన జీవితంలో వెలుగు కిరణాలు ఏనాడు కన్పించుతాయో! ఆలోచిస్తూ ఆ నాటికి నిద్ర పోయింది కాత్యాయని!

* * *

'కెవ్' మనే కేకతో నిద్ర మేల్కొన్న కాత్యాయనికి తల్లి శవం కంటపడింది. అంతే! ఒక కొయ్యబొమ్మలా బిగుసుకు పోయింది. మాటలేదు. మంతీలేదు. తనకు స్పృహ వచ్చేటప్పటికి హాస్పిటల్‌లో వుంది. ఊపిరాడని దగ్గుతెరలోనే అమ్మ వూపిరి పోయిందనీ, సుశీల రమ సురేష్‌ల బాధ్యత తానే వహించవలసిందని, తక్షణమే ఏ స్కూలులోనైనా టీచరుగా చేరవలసినదన్న సూచనలు పెద్దలు జారీ చేయటంవలన కసాయింటాగ ఒక్క సంవత్సరాన్ని మింగేసి హైస్కూలులో టీచరుగా చేరిపోయింది.

ఆప్యాయతను మమతను కురిపించిన అమ్మ పోవటంతో కాత్యాయని జీవితం మరింతగ అంధకారమే అయినదని చెప్పాలి!

సుశీల చీటికిమాటికి తన తలవ్రాత బాగోలేదనీ, అందరిలాగ చదివి ఉద్యోగాలు



[illegible]

యంత్రంలా యింటికి చాకిరీచేసి బ్రతక వలసి వచ్చిందనీ, సినిమాలు షికార్లు లేవనీ, ప్రక్కింటి మంగతాయారు మహిళా మండలికి వెళ్తుందనీ, పైగా తన తోటి నీలవేణి చక్కగ పెళ్ళిచేసికొని కాపురానికి వెళ్ళిపోయి భర్తదగ్గర సర్వసుఖాలననుభవిస్తుందనీ, ఏవేవో యిలాగే అస్తమానం అనుకుంటూ అందరూ అనుభవించే ఆనందం, సరదా స్వేచ్ఛ తనకు లేవని మాటిమాటికి మాటంటూ దెప్పిపొడుస్తూనేవుంటుంది. విధి తనను వెక్కిరిస్తూనే వుంది. సుశీలకు వివాహం చేయాలన్న ఆలోచన లీలా మాత్రంగా కాత్యాయని మనస్సులో మెదిలింది.

మరి తను చిన్నదికాదు. యౌవనంలో వున్నదే! వివాహం చేసికోవాలని, భర్త సాన్నిధ్యంలో సర్వ సుఖాలను పొందాలనీ, ఏ కన్య కోరుకోదు? మరి తనకు కలలు కనాలని వుండదా?

రోజా కిటికీలోనుండి తనవైపే చూచే శేఖరంటే తనకు యిష్టం. ప్రాణం. అతనిని గురించి ఆలోచించని రోజు లేదు. అతనిని ప్రక్కన వూహించుకొని ఎన్ని రంగుల లోకాలలో విహరించింది. శేఖర్. అందగాడే బిగువైన అంగ సౌష్ఠవం, కోన దేరిన ముక్కు, నవరసాలు చిలికించే పెదవులు. సతతం జాలి దయ గొలిపే చూపులు! కందిన ఎరుపుదనంతో మిలమిల లాడుతూ నేత్రపర్వంగా వుండే శేఖరంటే తనకు యిష్టం! ఒక్క మాటలో చెప్పాలంటే ప్రాణం!

దోసెడు విరులను తలలో నింపుకొని, కాళ్ళకు పారాణి పట్టుచీరతో, హైందవ స్త్రీ ఔన్నత్యానికి ప్రతీకలుగా పవిటలో నుండి దోబూచులాడే మంగళ సూత్రాలతో మధుర మంజుల గానం విన్పించేలా ఘల్లు ఘల్లు మనే మెట్టెలతో సతతం భర్త బాహువులలో పసిడి కలలు కంటూ అతనిని మురిపించి మరపించుతూ హాయిగా ఆనందంగా కాలంగడుపుతూ అతని హృదయ సామ్రాజ్యలక్ష్మియై అలరారుతూ తాను తల్లి కావాలనీ, తన సంసారం మూడుపువ్వులు ఆరుకాయలుగ శోభిల్లుతూ వుండాలని ఏ స్త్రీ కోరుకోదు?

మరి నా కలలు తీరుతాయా? మరి నాకెవరు వివాహం చేస్తారు? అసలు మని[illegible] వుండాలి? [illegible]

వలపెందుకు నిండాలి ? అందరి స్త్రీల లాగ అగ్నిసాక్షిగ నాకు వివాహమవౌతుందా ?

ఆ మధ్య సుభాషిణి విశాఖపట్నంనుండి వుత్తరం వ్రాసింది. వుత్తరమంతా తాను భర్తవద్ద పొందే ఆనందాన్ని తృప్తి వి అన్నీ వివరించింది. అత నెప్పుడూ చిలిపి కళ్ళతో మురిపిస్తాడనీ, తుంటరి మాటలతో కవ్విస్తాడనీ, నిజంగా స్త్రీ ఏనాటికైనా వివాహం చేసికోవాలనీ, వివాహం చేసికొంటేనేగాని స్త్రీ పరిపూర్ణత నొందలేదనీ యింక ఏవేవో వ్రాస్తూ 'నీ పెళ్ళెప్పుడు కాత్యాయని ?' అని ప్రశ్నించింది. సుభాషిణికి ఏమని సమాధానం వ్రాయను ? నా పెళ్ళెప్పుడని వ్రాయను.

నా కోరికలు, ఆశలు ఎన్నటికీ తీరవేమొ ; శేఖర్ నన్ను వివాహం చేసికుంటాడా ? ఎందుకు చేసికుంటాడు ? తనకు— శేఖర్‌కు వక్కకు నాగలోకానికున్నంత భేదం వుంది.

అదంతా భ్రమ ! ఉబికే ఆశల ఉద్రేకాన్ని తీర్చలేని నా పేదరికం ప్రేమను ఫలింపజేస్తుందా? అతని హృదయం నా మీద ప్రేమతో నిండినా, నేను నా సర్వస్వంతో అతనిని ఆరాధించినా మా యిద్దరి మధ్య యేర్పడిన మిథ్యా బాంధవ్యానికి వివాహమాడే అర్హత సమాజంద్వారా లేదు! అది కేవలం ఓ కల మాత్రమే ! అతనిని నేను పొందలేను. పొందే అర్హత నాకున్నా— విధి ఆ అదృష్టాన్ని నా లాంటి దౌర్భాగ్యురాలికి చెందనివ్వదు ! ఇలా ఆలోచిస్తూనే దిండులో తలదూర్చి వెక్కి వెక్కి కరువు దీరా యేడ్చింది కాత్యాయని. నిజమే ! 'నేను నీకు ఏదీ దక్కనివ్వను.' అన్నట్లుగానే 'విధి' అనే వో వికార ఆకారం కాత్యాయని ముందు నిలిచి ఫక్కున నవ్వింది. అది విషపు నవ్వు !

కాత్యాయని కలలన్నీ కరగిపోయాయి. ఆశలు కలలు తామరాకుమీది నీటిబొట్లులా జారిపోయాయి. మంచులా కరగిపోయాయి. గాలిమేడలై కూలిపోయాయి. 'తన జీవితంలో ఎన్నడూ మార్పు రాదేమొ; తనకు ఉపాధ్యాయ వృత్తితోనే వృద్ధాప్యం సమీపిస్తుందేమొ ;' అనుకొంటూ హాలులోకి అడుగుపెట్టిన కాత్యాయనికి ఎక్కడో దూరంనుండి — రేడియోలో ఆకాశవాణి ఏలూరు లలితసంగీతం కార్యక్రమంలో....

'జగము చీకటాయెనె
బ్రతుకు భారమాయెనె
కనులనీరు నిండెనె
మనసు మోడు వోయెనె !'

అనే పాట తనకు కర్ణ కఠోరంగా వినిపించింది. ఓ దీర్ఘనిట్టూర్పు విడిచి వంటింటివైపు భారంగా అడుగులు వేసింది కాత్యాయని.

అదే రాత్రి చెల్లెలు పక్క ఖాళీగా వున్నందువల్ల తనుపడిన కలవరం తగ్గించడానికి పక్కమీద వుత్తరం దొరికింది. విప్పిచూశాక, నిరాశ పడాలో, నిస్పృహ పొందాలో ఆమెకు తెలియలేదు. తన చెల్లెలు సుశీల, 'ఈ నరకంలో వుండలేక—నచ్చినవానితో నా మార్గం వెతుక్కుంటున్నాను' అని వుంది. ఆమెకు వచ్చిన వాడు తను వూహించుకుంటున్న శేఖరే—! ఆమె కన్నులు కన్నీరు రాల్చలేదు. ●


# అమృతాంజన్ ఇన్‌హేలర్




నిరపాయముగా, త్వరగా ముక్కు పడిశమును పోగొట్టును, తల శీతలమును నివారించును, ఎల్లప్పుడు మీ వద్ద ఉంచుకొండి—ఏ క్షణమైనా మీకు దాని అవసర మేర్పడవచ్చు. అమృతాంజన్ ఇన్‌హేలర్ చేత నుంచుకొడానికి అనువైనది. సులభంగా వాడవచ్చు. తక్కువ ఖరీదు.

తయారుచేయువారు:
అమృతాంజన్ లిమిటెడ్ మద్రాసు-4.



FDSAIH1012T6